# యేసు రాకమునుపు ప్రజలు దేవున్ని ఆరాధించారు

**ప్రార్థన :** "ప్రియప్రభువా. పిల్లలు యదార్థంగా మిమ్మల్ని ఆరాధించడానికి ఈ పాఠం ఉపయోగపడూలా సహాయం చేయండి"

ఒకపెద్ద పిల్లవాడు లేక పెద్దవారు ఎవరైనా **2 దినవృ.5వ అధ్యాయం** నుండి ప్రాచీన ఇశ్రాయేలీయులు వారి నూతన మందిరంలో ఎలా ఆరాధించేరో చెప్పాలి లేదా చదవాలి?


తర్వాత ఈ **ప్రశ్నలు అడగండి :**

- యెరూషలేములోని పరిశుద్ధ పండుగకు సొలొమోను ఎవరిని ఆహ్వానించాడు? (3 వచనము)
- వారు ఏమి అర్పించారు? (6వ వచనము)
- అతి పరిశుద్ధ స్థలంలో కెరూబుల రెక్కల క్రింద ఏమి ఉండేది? (7వ వచనము)
- మందసపు పెట్టె లోపల ఏమి ఉండేది? (10వ వచనము)



- లేవీయులు మరియ యాజకులు ప్రభువును ఎలా స్తుతించారు? (12 & 13వ వచనము)
- యాజకులు స్తుతించినప్పుడు మందిరము దేనితో నిండింది? (13వ వచనము)


**వివరించండి :** యేసు వచ్చి మన మధ్య నివసించడానికి పరిశుద్ధాత్మను పంపాడు గనుక, దేవుని సన్నిధి కేవలం ఒక భవనములో నివసించదు కాని ఆయన ప్రజల హృదయాలలో నివస్తుంది. జంతుబలులు యేసుకు సాదృశ్యము. ఈ రోజుల్లో మనం జంతువులను అర్పించడంలేదు. ఎందుకంటే యేసు అనే దేవుని యొక్క గొర్రెపిల్ల మన పాపాల కొనిపోయాడు.



**కార్యక్రమము :**

ఇశ్రాయేలీయులు దేవున్ని ఆరాధించిన విధానాలను పిల్లలచే వివరింపచేయండి. వాటికి ఇప్పుడు మనం ఆరాధిస్తున్న విధానానికి గల వ్యత్యాసం కనుగొనమనండి. ఉదాహరణ :

- ఇశ్రాయేలీయులకు కర్రతోనూ, రాళ్ళతోనూ కట్టబడిన మందిరం ఉండేది. వారు అక్కడ మాత్రమే ఆరాధించేవారు మనం ఇప్పుడు ఎక్కడైనా ఆరాధించగలుగుతున్నాం.
- ఇశ్రాయేలీయులకు నిబంధన మందసము దేవుని సన్నిధికి గుర్తుగా ఉండేది. కాని ఈ రోజుల్లో దేవుడే మనలో నివసిస్తున్నాడు..
- ఇశ్రాయేలీయులు జంతు బలులు అర్పించేవారు, కాని ఈ రోజుల్లో మనం క్రీస్తు శరీరాన్ని ప్రభు రాత్రి భోజనంలో తీసుకొంటున్నాము.



- ఇశ్రాయేలీయులు దేవుడిన్ని సంగీతంతోను కానుకలతోను స్తుతించారు. మనమూ అలాగే ఆరాధిస్తున్నాం.
- ఇశ్రాయేలీయులు అపవిత్రాత్మలను మరియు విగ్రహారాధనను విసర్జించారు. మనం కూడా వాటిని విసర్జించాలి.

**నాటిక**

దేవాలయ ప్రతిష్ఠను నాటికగా ప్రదర్శించండి 2 దినవృ.5 నుండి.

- పిల్లలు నాటికను ప్రదర్శించుటకు సంఘ నాయకుని ద్వారా ఏర్పాట్లు చేయండి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సిద్ధపడుటలో సహాయం చేయాలి.
- చిన్న పిల్లలు యాజకులు మరియు లేవీయుల పాత్రలను ధరించాలి.
- పెద్దవారు లేదా పెద్ద పిల్లలు సొలొమోను, అమ్మాయి, తల్లిదండ్రులు, దేవుని స్వరము మరియు కథకుని పాత్రలు వేయాలి.

**కథకుడు :** 2 దినవృ.5లోని కథను సంక్షిప్తంగా వివరించిన. తరువాత. "ఆ అమ్మాయి తన తండ్రిని ఏమి అడుగుతుందో వినండి" అనాలి.

**అమ్మాయి :** తండ్రిచేయి పట్టుకొని నడుస్తూ "రెండు రోజులుగా నడుస్తున్నాం, మనం ఎక్కడికి వెళ్తున్నాం"?.

**తండ్రి :** "రాజైన సోలొమోను నిర్మించిన ఆలయ ప్రతిష్ఠకు ఆయన మనందరిని ఆహ్వానించాడు."

**అమ్మాయి :** "చూడు నాన్నా బంగారంతో పొదగబడిన పెద్ద పెట్టెను యాజకులు మోస్తున్నారు"

**యాజకులు :** నిబంధన మందసము మోస్తున్నట్లు నటించాలి. రెండు పొడవైన కర్రల మందసాన్నిలేపి ముందు ఇద్దరు మరియు వెను ఇద్దరు కొన్ని అడుగులు వేసిన తర్వాత ఒక చోట పెట్టినట్టు నటించాలి.

**తండ్రి :** "అదే నిబంధన మందసము. అందులో పది ఆజ్ఞలు ఉన్నాయి, నూతన మందిరంలోని అతి పరిశుద్ధ స్థలంలో దాని నుంచారు. శక్తిమంతుడైన దేవుని సన్నిధి మన మధ్య ఉందని అది గుర్తు చేస్తుంటుంది" వంగి నమస్కరించాలి.

**అమ్మాయి :** "ఆ పెట్టెను ఎప్పుడు తెరుస్తారు?"

**తండ్రి :** "ఎప్పుడూ తెరవరు మనుషులు దానిని ముట్టుకుంటే వెంటనే చనిపోతారు?"



**లేవీయులు :** "తాళాములు వాయిస్తూ బూరలు ఊదుతున్నట్టుగా నటిస్తూ నడవాలి"

**అమ్మాయి :** "నాన్నా చూడు వారివద్ద తాళాలు, వీణలు మరియు బూరలు ఉన్నాయి"

**లేవీయులు :** కలిసి బిగ్గరగా అరుస్తూ "ఆయన పరిపూర్ణమైన ప్రేమ, కనికరం నిత్యముండును. దేవుని స్తుతించుడి.

**అమ్మాయి :** "చూడు దేవుని మందిరం మేఘంతో నిండిపోయింది! యాజకులు బయటకు రావాలి!"

**లేవీయులు :** "పైకి మరియు చుట్టూ చూస్తారు చేతులు పైకెత్తి నడిచి వెళ్తారు గ్రుడ్డివారి మాదిరిగా"

**తండ్రి :** "దేవుని మహిమతో మందిరం నిండిపోయింది. చూడు! సోలొమోను రాజు ప్రార్థిస్తున్నాడు"

**సోలొమోను :** "ఆకాశము తట్టు చేతులు పైకెత్తి బిగ్గరగా" "ఓ ప్రభువా, ఇశ్రాయేలు దేవా సదా నీవు నివసించుటకు ఒక పెద్ద దేవాలయం కట్టించాను. భూమిపై మనుషుల మధ్య నీవు నిజంగా నివసిస్తావా? అంత ఉన్నతమైన పరలోకము కూడా నిన్ను పట్టజాలదే, ఈ భవనము ఎలా సరిపోతుంది నేను కట్టిన ఈ దేవాలయం చాలా చిన్నది కదా?"

**కథకుడు :** ఆకాశము నుండి దేవుని స్వరం వినిపిస్తుంది.

**దేవుని స్వరం :** "నా నామము అక్కడ ఉండునట్టుగా నేను యెరూషలేమును ఎన్నుకొన్నాను నా ప్రజలు అనబడిన వారు చెడును విసర్జించి నా నామములో సాత్వీకముగా నన్ను వెదికితే నేను పరలోకం నుండి వారి ప్రార్థనలువిని వారి పాపములు క్షమించి వారి దేశమును స్వస్థపరిచెదను"

పిల్లలు ఈ ప్రదర్శన ఇచ్చినట్లయితే వారు పెద్ద వారిని మొదటి పేజీలోని ప్రశ్నలు అడగాలి.



**చిత్రము :** ఒక వీణ లేక ఏదైన వాయిద్యము యొక్క పటము గీసి వాటి ద్వారా దేవుడిని ఏలా స్తుతించాలో వివరించమనండి. ఆరాధన సమయంలో పిల్లలు గీసిన చిత్రాలను పెద్దలకు చూపించాలి.

**కవిత :** ముగ్గురు పిల్లలు యెషయా 6:1–4వచనాలను కంఠస్థం చేయాలి.

రాజైన ఉజ్జియా మృతినొందిన సంవత్సరమున అత్యున్నతమైన సింహాసనమందు ప్రభువు ఆసీనుడైయుండగా నేను చూచితిని; ఆయన చొక్కాయి అంచులు దేవాలయమును నిండుకొనెను.

ఆయనకు పైగా సెరాపులు నిలిచియుండిరి; ఒక్కొక్కరికి ఆరేసి రెక్కలుండెను. ప్రతివాడు రెండు రెక్కలతో తన ముఖమును రెంటితో తన కాళ్లను కప్పుకొనుచు రెంటితో ఎగురుచుండెను.

వారు – సైన్యముల కధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు; సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి.

వారి కంఠస్వరమువలన గడప కమ్ముల పునాదులు కదలచు మందిరము ధూమము చేత నిండగా.

చిన్న పిల్లలు కీర్తన 87:3 పెద్ద (పిల్లలు) హెబ్రీ 1:1–2 వచనాలు కంఠస్తం చేయాలి.

**ప్రార్థన :** ప్రభువా, నీ సన్నిధిని సోలొమోను రాజుకు మరియు ఇశ్రాయేలు ప్రజలకు కనపరచుకున్నందుకు, వందనాలు. యేసు ద్వారా నీవు అందరిలో నివసిస్తున్నావు. మేము ఆనందిస్తూ నిన్ను స్తుతిస్తున్నాము.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net